

ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, వయోవృద్ధులు

వయోవృద్ధుల ర్యాలీ

అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఓవర్ బ్రిడ్జి నుంచి ముఖరాం చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని అదనపు కలెక్టర్ మోతిలాల్ జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారిని ప్రేమగా చూసుకోవాలని సూచించారు. వృద్ధుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లా సంక్షేమాధికారి స్వరూపరాణి, సీడీపీవో రేష్మ, చందన, రెస్పాన్స్ ఆపతఊసర్ ఫర్జానాబేగం, డీహెచ్‌ఈడబ్ల్యూ కో ఆర్డినేటర్ సౌజన్య, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. - మంచిర్యాల కలెక్టరేట్



నస్పూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు, విద్యార్థులు

విద్యార్థుల అవగాహన ర్యాలీ

గంజాయి సేవించడం వలన కలిగే నష్టాలు అనే అంశంపై శుక్రవారం పోలీసుల ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. నస్పూర్, సీసీసీ కార్నర్, సీసీసీ టౌన్‌షిప్, గోదావరి కాలనీ, నాగార్జున కాలనీల్లో పలు నినాదాలు చేస్తూ ర్యాలీ సాగింది. ఎస్సై సుగుణాకర్ మాట్లాడుతూ గంజాయి సేవించడం వలన అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. యువత గంజాయి బారిన పడితే బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకున్న వారవుతారన్నారు. గంజాయి అమ్మిన, కొన్న కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. - నస్పూర్



కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

మహనీయుల మార్గం ఆదర్శం

మహనీయులు చూపిన మార్గం అందరికి ఆదర్శనీయమని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి నిర్వహించారు. కలెక్టర్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ మహనీయుల చరిత్రను కాపాడుతూ వారి ఆశయాలను భావితరాలకు అందించాలని సూచించారు. లక్ష్మణ్ బాపూజీ బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేశారన్నారు. అదనపు కలెక్టర్ మోతిలాల్, బీసీ డెవలప్‌మెంట్ అధికారి వినోద్‌కుమార్, పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలువేరు సదానందం, నాయకులు గుండేటి యోగేశ్వర్, సుదర్శన్ పాల్గొన్నారు. - మంచిర్యాల కలెక్టరేట్

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక



ఎంపికైన విద్యార్థితో అధ్యాపకులు

జైపూర్, సెప్టెంబరు 27: జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు సాంఘిక సంక్షేమ గురుకులంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న కొటారి రఘు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. అక్టోబరు 3, 7 తేదీల్లో సికింద్రాబాద్‌లో జరిగే ఎస్‌హెచ్‌ఎఫ్‌ఐ సబ్ జూనియర్ బాలుర జాతీయ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థి రఘును శుక్రవారం అధ్యాపకులు కమలాకర్, శ్రీధర్, శ్రీనివాస్, మహేష్‌లు అభినందించారు.

రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక



అర్నవ్ సింగ్

కాసిపేట, సెప్టెంబరు 27: దేవాపూర్ డీఏవీ పాఠశాల విద్యార్థి అర్నవ్‌సింగ్ రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన అండర్ 14 బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్ర స్థాయి సైన్స్ డ్రామా పోటీలకు ఎంపిక



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

కాసిపేట, సెప్టెంబరు 27: జిల్లాస్థాయి సైన్స్ డ్రామా పోటీల్లో కాసిపేట మోడల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ శుక్రవారం తెలిపారు. గ్లోబల్ వాటర్ క్రైసిస్ అనే సబ్‌థీమ్‌ను ప్రదర్శించగా ప్రథమ బహుమతి సాధించారు. విద్యార్థులు జూపాక అక్షయ, దేవసాని మనస్విని, షేక్ ముఫిజా, ఎర్రోజు చైత్ర, హసీని, రత్నం లావణ్య, లిప్సిక, షారన్, అభివర్ధినిలు ఎంపికైనట్లు తెలిపారు. నాటకానికి దర్శకత్వం వహించిన సైన్స్ టీచర్ ప్రవీణ్‌ను, విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఎంఈవోల బాధ్యతల స్వీకరణ

తాండూర్, సెప్టెంబరు 27: తాండూర్ ఎంఈవోగా ఎస్.మల్లేశం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ప్రభాకర్ కాగజ్‌నగర్‌కు బదిలీపై వెళ్లారు. ఎంఈవో మల్లేశం మాట్లాడుతూ మండలంలో విద్యాభివృద్ధి, ఉత్తీర్ణత శాతం పెంపునకు కృషి చేస్తానని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆయనను సన్మానించారు.

కన్నెపల్లి: కన్నెపల్లి ఎంఈవోగా శుక్రవారం ఎస్ రాము బాధ్యతలు స్వీకరించారు. జన్కాపూర్ పాఠశాలలో పీజీహెచ్‌ఎంగా పనిచేస్తున్న ఆయనకు ఎంఈవో బాధ్యతలు అప్పగించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలన్నారు.

మందమర్రిరూరల్: మండల ఎంఈవోగా శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

జైపూర్: జైపూర్ ఎంఈవోగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్‌ను శుక్రవారం ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు సన్మానించారు. రాజేందర్‌రెడ్డి, పత్తిపాక రాజన్న, తిరుమలేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

జీవో 25 సవరించాలని ఉపాధ్యాయుల నిరసన

జైపూర్, సెప్టెంబరు 27: ప్రాథమిక విద్యా రంగానికి విఘాతం కలిగించే జీవో నెంబరు 25ను సవరించాలని శుక్రవారం మండల స్థాయి సముదాయ సమావేశంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తంచేశారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆల్ల రాజేందర్‌రెడ్డి, పీఆర్‌టీయూ నాయకులు పత్తిపాక రాజన్నలు మాట్లాడుతూ 11 నుంచి 60 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులను కేటాయించడం వల్ల ప్రాథమిక విద్యారంగం నష్టానికి గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతులు అనుసంధానం చేయాలని, హెడ్మాస్టర్ పోస్టులను మంజూరు చేయాలని కోరారు. తరగతి గదికి ఒక టీచర్‌ను కేటాయించాలన్నారు. తిరుమలేష్, అంజనేయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

జన్నారం, సెప్టెంబరు 27: కలమడుగు ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఆర్‌బీఎస్‌కే జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ గౌరిశంకర్, అప్తమాలజీ టెక్నీషియన్ శంకర్‌లు కంటి పరీక్షలు నిర్వహించారు. 221 మందికి పరీక్షలు నిర్వహించామని, అవసరమైన వారికి కళ్లద్దాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. హెచ్‌ఎం రాజమౌళి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లంబాడా హక్కుల జాగృతి సమితి కార్యవర్గం

జన్నారం, సెప్టెంబరు 27: మండల కేంద్రంలోని పీఆర్‌టీయూ భవన్‌లో శుక్రవారం లంబాడా హక్కుల జాగృతి సమితి కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బానావత్ సంతోష్‌నాయక్, గౌరవాధ్యక్షుడిగా లకావత్ నందునాయక్, వర్కింగ్ అధ్యక్షుడిగా దినేష్‌నాయక్, ఉపాధ్యక్షులుగా భుక్య సంతోష్‌నాయక్, రాజునాయక్, ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ, సంస్కృత కార్యదర్శిగా భుక్య అమర్‌సింగ్, ప్రచార కార్యదర్శిగా భగవాన్‌దాస్, సంయుక్త కార్యదర్శులుగా ఏడుగురు, కోశాధికారిగా మలావత్‌ప్రేమ్‌సింగ్ నాయక్‌లను ఎన్నుకున్నారు. నాయకులు భీంలాల్ నాయక్, ప్రకాష్‌నాయక్, తిరుపతి, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

తనిఖీలేవి..?



ఓ హోటల్లో అపరిశుభ్రంగా ఉన్న వంట గది (ఫైల్)

- జిల్లాలో ఇష్టారీతిన హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వహణ
- అపరిశుభ్రంగా కిచెన్ గదులు
- ఆహార పదార్థాల నాణ్యత ప్రశ్నార్థకం
- నామమాత్రంగా అధికారుల తనిఖీలు

బెల్లంపల్లి, సెప్టెంబరు 27: జిల్లాలోని హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, దాబాల్లో అపరిశుభ్రత నెలకొంటుంది. రోజుల తరబడి నిల్వ చేసిన ఆహార పదార్థాలతో వంటకాలు తయారు చేస్తున్నారు. కుళ్లిన కూరగాయలు, మాంసం, నాణ్యత లేని పదార్థాలు, కాలం చెల్లిన మసాలాలు వినియోగిస్తున్నారు. హోటళ్ల నిర్వాహకులు నిబంధనలు పాటించకపోవడంతో ఆహార నాణ్యత ప్రశ్నార్థకంగా మారుతోంది. ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు హోటళ్లను నామమాత్రంగా తనిఖీలు చేస్తుండడంతో హోటళ్ల నిర్వాహకులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల జిల్లా కేంద్రంతోపాటు పలు పట్టణాల్లో ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు హోటళ్లు, రెస్టారెంట్లలో తనిఖీలు చేపట్టారు. నిర్వాహకులు సరైన నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదనే విషయాలు వెలుగులోకి వచ్చాయి. జిల్లాలోని పలు ప్రాంతాల్లో 20కి పైగా కేసులు నమోదు చేసినట్లు జిల్లా ఆహార భద్రత అధికారులు తెలిపారు.

జిల్లాలో ఇష్టారీతిన హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వహణ

జిల్లా కేంద్రంతోపాటు బెల్లంపల్లి, చెన్నూరు, లక్షెట్టిపేట, నస్పూర్, మందమర్రి, రామకృష్ణాపూర్ వంటి ప్రాంతాల్లో హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాలు ఏర్పాటు చేస్తున్నారు. దాదాపు 1500లకు పైగా హోటళ్లు ఉన్నాయి. వీటిలో కొందరు నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. హోటళ్లు, రెస్టారెంట్ల యజమానులు బయట అందంగా అలంకరణ చేసి వంట గదుల్లో మాత్రం శుభ్రత పాటించడం లేదు. అపరిశుభ్రత వాతావరణంలో రోజుల తరబడి నిల్వ చేసిన ఆహార పదార్థాలతో వంటకాలు తయారు చేస్తున్నారు. అంతేకాకుండా చికెన్, మటన్, చేపలు నిల్వ ఉంచుతున్నారు. పలు హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో ఆహారం తయారు చేయడానికి వాడిన నూనెను మళ్లీ మళ్లీ వాడుతున్నారు.





రెస్టారెంట్‌లో ఆహారాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా ఆహార భద్రత అధికారులు, హోటల్‌లో వంటగదిని పరిశీలిస్తున్న అధికారి (ఫైల్)

పర్యవేక్షణ కొరవడడంతో ...

అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో హోటళ్ల నిర్వాహకులు ఇష్టరీతిన వ్యవహరిస్తున్నారు. ఇటీవల హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాల్లో తినేవారి సంఖ్య బాగా పెరిగింది. ఇదే అదనుగా కొత్తకొత్త హోటళ్లు, రెస్టారెంట్లు దర్శన మిస్తున్నాయి. ప్రధాన చౌరస్తాల వద్ద ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, బేకరీలు, మిర్చిబండ్లు, టిఫిన్ సెంటర్లు ఉన్నాయి. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ల నుంచి ఎలాంటి లైసెన్సులు పొందకుండానే హోటళ్లు నిర్వహిస్తున్నారు. వంటకాల తయారీలో వాడే వస్తువులను మార్కెట్‌లో తక్కువ ధరలకు లభించే వాటిని కొనుగోలు చేస్తున్నారు. వంటకాల్లో వివిధ రంగులను ఉపయోగిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అధికారులు తనిఖీలు చేయకపోవడంతో ఇష్టరీతిన హోటళ్లు నిర్వహిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

నాణ్యత పాటించాలి

వాసురామ్ , జిల్లా ఆహార భద్రత అధికారి

హోటళ్లు, రెస్టారెంట్లలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి. తనిఖీలు చేపట్టి నమూనాలను సేకరిస్తున్నాం. నాణ్యత ప్రమాణాలు పాటించని హోటళ్లు, రెస్టారెంట్లపై 20కి పైగా కేసులు నమోదు చేశాం. హోటల్లు, రెస్టారెంట్లు నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే ప్రజలు ఫిర్యాదు చేయాలి.

బెటాలియన్‌లో అదనపు డీజీపీ తనిఖీలు



తనిఖీలు చేస్తున్న రాష్ట్ర ప్రత్యేక పోలీసు బెటాలియన్‌ల అదనపు డీజీపీ సంజయ్‌కుమార్ జైన్

హాజీపూర్, సెప్టెంబరు 27: మండలంలోని గుడిపేట 13వ పోలీసు బెటాలియన్‌ను శుక్రవారం రాష్ట్ర ప్రత్యేక పోలీసు బెటాలియన్‌ల అదనపు డీజీపీ సంజయ్‌కుమార్ జైన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బెటాలియన్‌కు వచ్చిన ఆయనకు రామగుండం సీపీ శ్రీనివాస్, డీసీపీ భాస్కర్, ఏసీపీ ప్రకాష్, బెటాలియన్ కమాండెంట్ వెంకటరాములు పుష్ప గుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం బెటాలియన్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. పోలీస్ పరేడ్ మైదానం, ఆయుధ కేంద్రం, ఆపరేషన్ ప్లాటూన్‌లను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. బెటాలియన్‌లోని ఫంక్షన్ హాల్‌ను, సూపర్ మార్కెట్‌ను పరిశీలించారు. అనంతరం పోలీసు శిక్షణ కేంద్రాన్ని పరిశీలించి కానిస్టేబుళ్లతో మాట్లాడారు. భోజన వసతి గురించి ఆరా తీశారు. బెటాలియన్‌లో పోలీసు సంక్షేమ కార్యక్రమాల వివరాలను తెలుసుకుని రుణాల విషయంలో సిబ్బందికి సహకరించాలని తెలిపారు. కమాం డెంట్ వెంకట రాములు, అసిస్టెంట్ కమాండెంట్‌లు నాగేశ్వర్ రావు, కాళిదాసు, ఆర్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో ఇళ్ల నిర్మాణాలు

- నోటీసులు అందజేసిన అధికారులు
- విచారణకు 11 మంది గైర్హాజరు



ఇంటి యాజమానులను విచారిస్తున్న మున్సిపల్ కమిషనర్ గంగాధర్

చెన్నూరు, సెప్టెంబరు 27: సర్వే నెంబరు 840లో ఇండ్లు నిర్మించుకున్న యజమానులకు శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో విచారణ నిర్వహించగా 11 మంది గైర్హాజరైనట్లు మున్సిపల్ కమిషనర్ గంగాధర్ పేర్కొన్నారు. 840 సర్వే నెంబరులోని ప్రభుత్వ భూమిలో 34 మంది ఇండ్ల నిర్మాణాలు చేపట్టగా కలెక్టర్ ఆదేశాల మేరకు 34 మంది ఇండ్ల యజమానులకు నోటీసులు జారీ చేశామన్నారు. విచారణకు 23 మంది హాజరు కాగా వారి వద్ద ఉన్న ధ్రువపత్రాలను పరిశీలించామన్నారు. వారు ఏ విధంగా భూమి, ఇంటి అనుమతులు, ఇంటి నెంబర్లు పొందారనే అంశాలపై వాంగ్మూలం తీసుకుని రికార్డు చేశామన్నారు. విచారణకు హాజరు కాని 11 మందికి మరోసారి నోటీసులు జారీ చేసి వారిని కూడా విచారిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ, మున్సిపల్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

బెల్లంపల్లి, మందమర్రిలో చెరువుల సర్వే

బెల్లంపల్లి, సెప్టెంబరు 27: పట్టణంలోని జాతికుంట చెరువుకు శుక్రవారం ఇరిగేషన్ అధికారులు హద్దులను ఏర్పాటు చేశారు. ఎక్స్‌కావేటర్‌తో చెరువుకు ఇరువైపులా హద్దులను ఏర్పాటు చేశారు. చెరువు శిఖం భూములను కబ్జా చేస్తే చర్యలు తప్పవన్నారు. అధికారులు ప్రణీత్ పాల్గొన్నారు.

మందమర్రి టౌన్: పట్టణంలోని ఊరు మందమర్రి మినీ ట్యాంక్ బండ్ చెరువును శుక్రవారం రెవెన్యూ అధికారులు సర్వే చేశారు. చెరువు స్థలం కొందరు కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారని, అక్రమ కట్టడాలు చేపట్టారనే ఫిర్యాదులతో సర్వే చేపట్టారు. సర్వే నంబర్ 100లో అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. పూర్తి సర్వే చేపడుతామని తెలిపారు.

పర్యాటక రంగ అభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 27: జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం కలెక్టర్‌లో జిల్లా వ్యవసాయాధికారి కల్పన, జిల్లా యువజన క్రీడ అధికారి కీర్తి రాజ్‌వీరు, లయన్స్ క్లబ్ ప్రతినిధులతో కలిసి ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా పోస్టర్లను విడుదల చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అటవీ శాతం అధికంగా ఉందని, వివిధ పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని తెలిపారు. కవ్వాల టైగర్ రిజర్వు, ఎల్లంపల్లిప్రాజెక్టు, శివ్వారం మొసళ్ల అభయారణ్యం, గాంధారి ఖిల్లా, జలపాతాలు ఉన్నాయన్నారు. పర్యాటక రంగానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఉమెన్ ఎంపరవ్‌మెంట్ అధికారి అనిత, లయన్స్ క్లబ్ సభ్యులు సత్యనారాయణ, రాజన్న, ఆదర్శవర్ధన్ రాజు, అధికారులు పాల్గొన్నారు.

కవ్వాల అభయారణ్యం పరిధిలో నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలి

కవ్వాల్ అభయారణ్యం పరిధిలో వన్యప్రాణి సంరక్షణ, అటవీ నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నా రు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్‌సింగ్, అదనపు కలెక్టర్ మోతిలాల్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ అభయారణ్యం పరిధిలో వన్యప్రాణి సంరక్షణ, అటవీ నిబంధనలు పాటిం చేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్రాంతంలో నిషేధిత, అక్రమ వ్యాపారాలు, అక్రమ నిర్మాణాలు జరగకుండా పర్యవేక్షించాలన్నారు.

చెరువు మత్తడి ధ్వంసం కేసులో పలువురి విచారణ

చెన్నూరు, సెప్టెంబరు 27: శనగకుంట చెరువు మత్తడి ధ్వంసం కేసులో పట్టణానికి చెందిన పలువురిని శుక్రవారం ఉదయం పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. పట్టణానికి చెందిన 11వ వార్డు కౌన్సిలర్ భర్త పెండ్యాల లక్ష్మణ్‌తో పాటు ముగ్గుర్ని అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చిన విషయం విధితమే. శుక్రవారం ఉదయం జైపూర్ పోలీసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గోడిసెల బాపురెడ్డితోపాటు రియల్ ఎస్టేట్ వ్యాపారులు పెద్దింటి శ్రీనివాస్, లక్కం రాజబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చనరాంలాల్‌గిల్డా కుమారుడు, తమ్ముణ్ని ఆధీనంలోకి తీసుకుని జైపూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించడం చర్చనీయాంశమైంది. గోడిసెల బాపురెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్న సమాచారంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. విషయం తెలు సుకున్న ఏసీపీ వెంకటేశ్వర్లు అదుపులోకి తీసు కున్న వారిని సొంత పూచీకత్తుపై వదిలిపెట్టారు. సీఐ రవీందర్‌ను సంప్రదించగా చెరువు మత్తడి ధ్వంసం కేసులో విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకుని విచారణ అనంతరం వదిలిపెట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మందమర్రిటౌన్, సెప్టెంబరు 27: మాజీ కేంద్ర మంత్రి దివంగత కాకా జీ వెంకటస్వామి జయంతి, వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని జీవో జారీ చేయడంపై కాంగ్రెస్ నాయకులు శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. నాయకులు సొత్కు సుదర్శన్, పట్టణాధ్యక్షుడు నోముల ఉపేందర్‌గౌడ్‌లు మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమానికి కాకా వెంకటస్వామి ఎంతో కృషి చేశారని తెలిపారు. నాయకులు కడారి జీవన్,నెరివెట్ల శ్రీనివాస్, మంద తిరుమల్‌రెడ్డి, నర్సింజీ పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ



బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న నాయకులు

హాజీపూర్, సెప్టెంబరు 27 : ర్యాలీ, చిన్న గోపాల్‌పూర్, గడ్‌పూర్, నాగారం గ్రామాల్లోని మహిళలకు కొక్కిరాల రఘుపతిరావు చారిటబుల్ ట్రస్టు బతుకమ్మ చీరలను శుక్రవారం ఎమ్మెల్యే సోదరీమణులు రుక్మిణి, సత్యశీలు పంపిణీ చేశారు. ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. మండల అధ్యక్షుడు రవి, నాయకులు డేగ బాపు, శిల్పశ్రీనివాసరావు, శంకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులు మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలి

మందమర్రిరూరల్, సెప్టెంబరు 27: రైతులు మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలని విద్యుత్ డీఈ కైసర్, ఏడీఈ రాజశేఖర్, ఏఈ జయకృష్ణలు పేర్కొన్నారు. శుక్రవారం సారంగపల్లిలో పొలంబాట నిర్వహించారు. వారు కెపాసిటర్ల వినియోగం, వంగిన స్తంభాలను సరి చేయడం, ప్రమాదాల నివారణ, గృహజ్యోతి పథకంపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు చంద్రమౌళి, శంకర్,ఫిరోజ్, సతీష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

కాసిపేట, సెప్టెంబరు 27 : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని చదువుకోవాలని మానసిక వైద్య నిపుణులు డాక్టర్ సునీల్ అన్నారు. శుక్రవారం జూనియర్ కళాశాలలో నిర్వహించిన టెలిమానస్ కార్యక్రమంలో మాట్లాడారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్ధేశించుకుని దాన్ని సాధించడానికి కృషి చేయాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ శ్రద్ధగా చదువుకోవాలని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ శంకర్, అధ్యాపకుడు రమేష్ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

చెన్నూరు, సెప్టెంబరు 27 : కిష్టంపేట, సోమనపల్లి, ఒత్కులపల్లి, ఆస్నాద గ్రామాల్లోని ఫెర్టిలైజర్ షాపులను జిల్లా వ్యవసాయాధికారి కల్పన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల స్టాక్ రిజిష్టర్‌లను పరిశీలించారు. రైతులకు బిల్లులు ఇవ్వాలని, ఎరువుల అమ్మకాలు పీవోఎస్‌మిషన్ ద్వారానే జరగాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏవో మార్క్‌గ్లాడ్‌స్టన్ ఉన్నారు.

పత్తి, వరి పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

నెన్నెల, సెప్టెంబరు 27: వరి, పత్తి పంటలకు రోగాల ముప్పు పొంచి ఉందని భీమిని ఏడీఏ సురేఖ అన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఏఈవోలతో కలిసి నెన్నెల శివారు పంట పొలాలను శుక్రవారం ఆమె పరిశీలించారు. అనంతరం రైతు వేదికలో ఏఈవోలతో సమావేశం నిర్వహించారు. పంటల నమోదు, రుణమాఫీ కాని రైతుల కుటుంబ ధ్రువీకరణ తదితర అంశాలపై చర్చించారు. వ్యవసాయ అధికారి శ్రీకాంత్, భీమిని, కన్నెపల్లి, నెన్నెల, వేమనపల్లి మండలాల ఏఈవోలు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

కాసిపేట, సెప్టెంబరు 27 : ధర్మారావుపేటలో మండల వ్యవసాయాధికారి ప్రభాకర్ వరి పంటను శుక్రవారం పరిశీలించారు. రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం వరి పంట చిరుపొట్ట దశలో ఉందని, ఆకుముడత, కాండం తొలిచే పురుగు, బ్యాక్టీరియా ఆకు, ఎండు తెగులు ఆశిస్తాయని వీటి నివారణకు క్లోరోనిట్రోల్ 60ఎంఎల్ ఒకరానికి పిచికారీ చేయాలని సూచించారు. పంటల విషయంలో సందేహాలుంటే వ్యవసాయాధికారులను సంప్రదించాలన్నారు. రైతులు తిరుపత్తిరెడ్డి,ఏఈవోలు పాల్గొన్నారు.

విద్యార్థులకు రక్త పరీక్షలు

బెల్లంపల్లిరూరల్, సెప్టెంబరు 27: కస్తూర్బా పాఠశాలలో శుక్రవారం విద్యార్థినులకు ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో రక్త పరీక్షలను నిర్వహించారు. జిల్లా సంక్షేమాధికారి స్వరూపరాణి హాజరై మాట్లాడారు. విద్యార్థినులు పౌష్ఠికాహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. మెడికల్ ఆఫీసర్లు రామకృష్ణ, శిరీష, వినోద్, ల్యాబ్ టెక్నీషియన్ సరిత, ఏఎన్‌ఎం స్నేహ, ఎస్‌వో రజిత, ఐసీడీఎస్ సూపర్ వైజర్ ప్రసన్న, పుష్పలత, విష్ణుప్రియ, ప్రభావిత, రజిత, సుజాత, మౌనిక పాల్గొన్నారు.

ఏకరూప దుస్తులు పంపిణీ

జైపూర్, సెప్టెంబరు 27: జైపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఏకరూప దుస్తులను శుక్రవారం అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మద్దుల సునీత, ప్రధానోపాధ్యాయురాలు ఆలిస్‌మాధుర్యలు విద్యార్థులకు అందజేశారు. పాఠశాలలోని 257 మంది విద్యార్థులకు ఏకరూప దుస్తులు వచ్చాయని పేర్కొన్నారు. శనివారం అటల్ టింకర్ ల్యాబ్ ఆధ్వర్యంలో ప్రాజెక్టుల ప్రదర్శన ఉంటుందని సూచించారు. కొంతం సుదర్శన్, పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత

భీమారం, సెప్టెంబరు 27 : ఖాజీపల్లి గ్రామంలోని శ్రీరాముల శ్రీనివాస్ కిడ్నీ సంబంధిత వ్యాధితో నిమ్స్ ఆసుపత్రిలో చేరగా ఇదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు శెడెంశెట్టి రమేష్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తెలుపగా రూ. 3.50 లక్షల ఎల్‌వోసీని మంజూరు చేశారు. రమేష్ శుక్రవారం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి బాధితునికి అందజేశారు.

పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు

నెన్నెల, సెప్టెంబరు 27: స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య సిబ్బందికి పీహెచ్‌సీలో శుక్రవారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనీల్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలిచ్చారు. మల్టీపర్పస్ వర్కర్లకు వైద్య పరీక్షలతో పాటు పోస్టల్ శాఖద్వారా ప్రమాదబీమా సౌకర్యం కల్పిస్తున్నట్టు ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి తెలిపారు. ఎంపీవో శ్రీనివాస్, వైద్య సిబ్బంది ఉన్నారు.

తాండూర్: రేచిని హెల్త్ సెంటర్‌లో పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. కుమ్మరివాడలోని మురికి కాలువల్లో పంచాయతీ సిబ్బంది బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఎంపీవో అనిల్‌కుమార్, కార్యదర్శి శ్రీనివాస్, ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

చెన్నూరు: చెన్నూరు పట్టణంలో శుక్రవారం మున్సిపల్ సిబ్బంది స్వచ్ఛతాహీ కార్యక్రమాలను నిర్వహించారు. జగన్నాధ ఆలయ సమీపంలో పరిసరాలను శుభ్రం చేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు. చెన్నూరు మున్సిఫ్ కోర్టు ఆవరణలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జడ్జి పర్వతపు రవి ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు సిబ్బంది పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం తొలగించారు. ప్రతి ఒక్కరు తమ నివాసాల్లో స్వచ్ఛ భారత్ నిర్వహిస్తే రోగాలను అరికట్ట వచ్చని జడ్జి రవి పేర్కొన్నారు. న్యాయవాదులు రాంబాబు, కార్తీక్, మల్లేశంగౌడ్, మహేష్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి


తిరుపతి (ఫైల్)

హాజీపూర్, సెప్టెంబరు 27: కర్ణమామిడి గ్రామానికి చెందిన వడ్డేపల్లి తిరుపతి (41) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. తిరుపతి ఈ నెల 26న బైక్‌పై మం చిర్యాలకు వెళ్ళి తిరిగి వస్తుండగా గుడిపేట శివారులోని కపిల్‌హోంవద్ద లారీ ఢీకొట్టింది. దీంతో తిరుపతికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. భార్య స్నేహలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సురేష్ తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు.

చికిత్స పొందుతూ యువకుడు


కార్తీక్ (ఫైల్)

పెద్దంపేట గ్రామానికి చెందిన బెడద కార్తీక్ (28) శుక్రవారం చికిత్సపొందుతూ మృతి చెందాడు. కార్తీక్ అప్పుల బాధతో జీవితంపై విరక్తి చెంది ఈ నెల 14న పొలంవద్ద గడ్డిమందు తాగాడు. స్థానికులు గమనించి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరుకూతుళ్ళ ఉన్నారు. మృతుడి తండ్రి అంజయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సురేష్ తెలిపారు.

జిమ్‌లలో తనిఖీలు

గర్మిళ్ల, సెప్టెంబరు 27: మంచిర్యాల పట్టణంలోని జిమ్‌లలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం రావడంతో శుక్రవారం పట్టణంలోని మూడు జిమ్‌లను తనిఖీ చేశామని పోలీసులు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే జిమ్‌లను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

దాడి కేసులో ఇద్దరు అరెస్టు

గర్మిళ్ల, సెప్టెంబరు 27: జగన్‌మోహన్‌రావు కార్యాలయం సూపర్‌వైజర్‌పై జరిగిన దాడి కేసులో పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. పోచంపల్లి సంపత్ అలియాస్ ఎర్రగుంటపల్లి సంపత్, కాత రమేష్‌లను కాలేజీ రోడ్డులో పట్టుకుని వారి వద్ద నుంచి కత్తి, స్టిక్, మొబైల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లుతెలిపారు. సంపత్‌పై శ్రీరాంపూర్‌లో ఒక మర్డర్ కేసుతోపాటు 8కేసులు, రమేష్‌పై 5 కేసులు ఉన్నట్లు తెలిపారు.

గంజాయి నిందితుల బైండోవర్

నెన్నెల, సెప్టెంబరు 27: నెన్నెలలో గంజాయి సేవిస్తూ పట్టుబడిని ఆరుగురు నిందితులను శుక్రవారం తహసీల్దార్ సబ్బ రమేష్ ఎదుట బైండోవర్ చేసినట్టు ఎస్సై ప్రసాద్ తెలిపారు. మరోసారి గంజాయి సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. గంజాయి కేసులో పట్టుబడిన బెల్లంపల్లి మండలం దుగ్నెపల్లికి చెందిన సల్లూరి రమాకాంత్ ఏప్రిల్‌లో దొంగతనం కేసులో అరెస్టు అయ్యాడని చెప్పారు. అతడు బైండోవర్ నిబంధనలను అతిక్రమించి మరోసారి నేరానికి పాల్పడటంతో తహసీల్దార్ లక్ష రూపాయల జరిమానా విధించినట్టు ఎస్సై వివరించారు.

ఇసుక డంపు సీజ్ చేసిన అధికారులు

నెన్నెల, సెప్టెంబరు 27: మైలారం సమీపంలో ప్రాణహిత-చేవెళ్ల క్యాంపు వద్ద అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్‌ను అధికారులు శుక్రవారం సీజ్ చేశారు. వాగు నుంచి ట్రాక్టర్లతో ఇసుక తెచ్చి లారీల్లో పట్టణాలకు తరలిస్తున్నారనే సమాచారం మేరకు రెవెన్యూ, పోలీసు అధికారులు పరిశీలించారు. ఇసుక నిల్వలను సీజ్ చేసి, మైనింగ్ శాఖ అధికారులకు అప్పగించామని ఎస్సై ప్రసాద్, ఎంఆర్‌ఐ సులోచన తెలిపారు. డంప్ చేసిన వారి వివరాలు సేకరించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

గూడెంలో పట్టపగలే చోరీ

దండేపల్లి, సెప్టెంబరు 27: గూడెం సత్యనారాయణ స్వామి దేవస్థానం సమీపంలో నివాసం ఉంటున్న చుంచు సురేష్ ఇంట్లో పట్టపగలే చోరీ జరిగింది. శుక్రవారం ఉదయం ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్ళారు. సాయంత్రం ఇంటికి వచ్చి చూసేసరికి వెనుక తలుపు తాళం పగలగొట్టి ఉంది. దీంతో అనుమానం వచ్చి ఇంట్లో చూసే సరికి బీరువా తలుపులు తెరిచి ఉన్నాయి. బీరువాలోని 3తులాల బంగారు ఆభరణలతో పాటు రూ. 20వేల నగదు చోరీకి గురైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు సీఐ అల్లం నరేందర్, ఎస్సై ఉదయ్‌కిరణ్ పరిశీలించారు. క్లూస్ టీమ్ తనిఖీలు చేపట్టారు.

గడ్డిమందు తాగి ఒకరి ఆత్మహత్య


నాందేవ్(ఫైల్)

వాంకిడి, సెప్టెంబరు 27: మండలకేంద్రానికి చెందిన హిప్రే నాందేవ్(54) శుక్రవారం గడ్డిమందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై ప్రశాంత్ తెలిపారు. ఆయన తెలిపినవివరాల ప్రకారం.. నాందేవ్ సంవత్సరం నుంచి పక్షవాతంతో బాధపడుతున్నాడు. ఈక్రమంలో తీవ్ర మనోవేదనకు గురై జీవితంపై విరక్తిచెందిన నాందేవ్ ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుడికుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

నేడు రాజకీయ పార్టీల నాయకులకు సమావేశం

వాంకిడి, సెప్టెంబరు 27: మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం రాజకీయపార్టీల నాయకులతో సమావేశం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ రియాజ్‌అలీ తెలిపారు. 'ఎన్నికల ప్రత్యేక సారాంశ పునశ్చరణ 2025' అనేఅంశంపై సమావేశం నిర్వహిస్తున్నామని అన్నిపార్టీల ప్రజాప్రతినిధులు హాజరు కావాలన్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాలలో జోనల్ గేమ్స్

ఆసిఫాబాద్ రూరల్, సెప్టెంబరు 27: గిరిజనసంక్షేమశాఖ ఆధ్వర్యంలో అక్టోబరు 1న జోనల్‌గేమ్స్ నిర్వహించనున్నట్లు ట్రైబల్ వెల్ఫర్ డిప్యూటీ డైరెక్టర్ ఆర్ రమాదేవి తెలిపారు. మంచిర్యాల, ఆసిఫాబాద్, జైనూరు, కాగజ్‌నగర్ డివిజన్లలో ఎంపికైన క్రీడాకారులందరు సెప్టెంబరు 30న క్రీడల అధికారి మీనారెడ్డికి రిపోర్టు చేయాలని కోరారు.

రూమ్‌టురీడ్ పోస్టర్ల ఆవిష్కరణ

వాంకిడి, సెప్టెంబరు 27: రూమ్‌టురీడ్ సంస్థ వారు సరఫరా చేస్తున్న కథల పుస్తకాలను విద్యార్థులకు అందజేసి విద్యార్థులు చదువులపట్ల ఆకర్షితులయ్యేవిధంగా చూడాలని విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ సూచించారు. ఈ సందర్భంగా కథలపుస్తకాల పోస్టర్లను ఆవి ష్కరించారు. కార్యక్రమంలో ఎంఈవో శివచరణ్‌కుమార్, సీఆర్పీలు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

కెరమెరి, సెప్టెంబరు 27: తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహసీల్దార్ దత్తుప్రసాద్ అన్నిరాజకీయపార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామపంచాయతీల్లో ఓటరుజాబితాను సరిచేశామన్నారు. ఏమైనా అభ్యంతరాలుంటే తెలపాలన్నారు.

విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో పొలంబాట

బెజ్జూరు, సెప్టెంబరు 27: మండలంలోని బారెగూడ గ్రామంలో శుక్రవారం విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈ నాగరాజు మాట్లాడుతూ వ్యవసాయ మోటార్లకు రైతులు కెపాసిటర్లు బిగించుకోవాలని సూచించారు. కెపాసిటర్లు ఏర్పాటుతో ట్రాన్స్‌ఫార్మర్లపై భారం పడదని, మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు చెడి పోకుండా ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఏడీఈ రాజేశ్వర్, ఏఈ అంజన్‌కుమార్ పాల్గొన్నారు.

వేతనం కోసం అటెండర్ నిరసన

చింతలమానేపల్లి, సెప్టెంబరు 27: మండలంలోని డబ్బా క్లస్టర్ రైతువేదిక అటెండర్ గజానన్ రైతు వేదికవద్ద శుక్రవారం నిరసన తెలిపాడు. మూడు సంవత్సరాలుగా అటెండర్‌గా పనిచేస్తున్నా ఇప్పటివరకు తనకు వేతనం ఇవ్వలేదన్నాడు. నెలకు రూ.3వేల చొప్పున ఇస్తామన్న అధికారులు ఇప్పటి వరకు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాని ఆవేదన వ్యక్తంచేశారు.

మైనర్ బాలికపై అత్యాచారం

ఆసిఫాబాద్, సెప్టెంబరు 27: మైనర్‌బాలికపై అత్యాచారం జరిగిన సంఘటన శుక్రవారం మండలంలోని బూర్గుడ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్థులు, కుటుంబసభ్యులు తెలిపినవివరాల ప్రకారం.. బూర్గుడ గ్రామానికి చెందిన బాలికపై అదే గ్రామానికిచెందిన ముప్పైఏళ్ల యువకుడు తాగినమైకంలో అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలికను సదరు యువకుడు పాఠశాలకు వెళ్లివస్తుండగా అడ్డుకుని తన ఇంట్లోకి తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. బాలిక ఈవిషయాన్ని తల్లిదండ్రులకు తెలపడంతో వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాలికను చికిత్స నిమిత్తం ఆసిఫాబాద్ ఆస్పత్రికి తరలించారు.

పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

కాగజ్‌నగర్, సెప్టెంబరు 27: కాగజ్‌నగర్ మండలం బురదగూడకు చెందిన కొంట్రంగి సందీప్(20) అనే యువకుడు శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్టు ఎస్సై మహేందర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కొంట్రంగి సందీప్ శుక్రవారం ఇంట్లో పురుగుల మందు తాగి అపస్మారకస్థితిలో పడిపోయాడు. గమనించిన కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందినట్టు ఎస్సై తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

వాంకిడి సెప్టెంబర్ 27: మాజీ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమనేత కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శుక్రవారం మండలకేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో, లక్ష్మణ్ సేవాసదన్, పద్మశాలి సంఘంఆధ్వర్యంలో వేర్వేరుగా జయంతి వేడుకలను జరుపుకొన్నారు. ఈసందర్భంగా కొండా లక్ష్మణ్ బాపుజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాపూజీ రాష్ట్రమంత్రిగా ప్రజలకు అందించిన సేవలతోపాటు తెలంగాణ సాధనకోసం ఆయన చేసిన త్యాగాలను ఈ సందర్భంగా కొనియాడారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ రియాజ్ అలీ, లక్ష్మణ్‌సేవాసదన్ చైర్మన్ గాదే అవినాష్, వైస్ చైర్మన్ మహోల్‌కార్ అశోక్, సత్యసాయి సేవాసమితి అధ్యక్షుడు గాదేఅనిల్, శివాలయకమిటీ చైర్మన్ గాదే ప్రవీణ్, మాజీసర్పంచ్ బండె తుకారాం, లక్ష్మన్ సేవాసదన్ సభ్యులు మడావి దౌలత్, శేఖర్, కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నారాయణ, పద్మశాలిసంఘం నాయకులు బంక రోహిదాస్, దీపక్ ముండె ఎంగలి రాకేష్, అశుతోష్, జంజీరాల రవి, వడ్డెపల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూరు: మండలంలోని సలుగుపల్లిలో కొండా లక్ష్మణ్‌బాపూజీ చిత్రపటానికి పద్మశాలిసేవాసంఘం ఆధ్వర్యంలో పూలమాలలువేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పద్మశాలిసేవాసంఘం సభ్యులు తిరుపి, వెంకటేష్, సత్యనారాయణ, దిలీప్, రాజేష్, విలాస్, సదాశివ్, శంకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్: పద్మశాలి భవనలో శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొండాలక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించాడని తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్ల కనయ్య, జిల్లా కార్యదర్శి దేవదాస్, బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు కొంగ సత్యనారాయణ, సామెల రాజన్న, నాగేశ్వర్‌రావు, వెంక న్న తదితరులు పాల్గొన్నారు.


కాగజ్‌నగర్‌లో వేడుకల్లో పాల్గొన్న నాయకులు

రెబ్బెన: మం డల కేంద్రంలోని పద్మశాలి భవన్‌లో పద్మశాలి వెల్ఫేర్ సొసైటీ నాయకులు, జిల్లా పద్మశాలి సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మారిన వెంకటేశ్వర్లు, పొన్న శంకర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యంలో బాపూజీ తనదైన పాత్ర పోషించాడన్నారు. కార్యక్రమంలో నాయకులు వీరస్వామి, కన్నం రాయమల్లు, మారిన చందర్, బైరి సాంబయ్య, బూర శ్రీనివాస్, వెంకట నారాయణ, ఉపేందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


వాంకిడిలో నివాళులు అర్పిస్తున్న లక్ష్మణ్ సేవాసదన్ సభ్యులు


బెజ్జూరులో నివాళులు అర్పిస్తున్న పద్మశాలి సంఘం సభ్యులు


రెబ్బెనలో వేడుకల్లో పాల్గొన్న అధికారులు

మంచిర్యాల జిల్లాలో..

గర్మిళ్ల, సెప్టెంబరు 27: మంచిర్యాలలోని రాముని చెరువు కట్టపై ఉన్న రీడింగ్ రూమ్ ఆవరణలో స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూ జీ జయంతి శుక్రవారం సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం, వాకర్స్ అసోసియేషన్ నాయకులు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గజెల్లి వెంకటయ్య, నర్స య్య, రాంరెడ్డి, చంద్రయ్య పాల్గొన్నారు. తహసీల్దార్ కృష్ణ, రిటైర్డ్ ఎంఈవో మోహన్, భాస్కర్‌రావు, రాంరెడ్డి, ప్రేంరావు, జనార్దన్‌గౌడ్, పాల్గొన్నారు.

మున్సిపల్‌కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఉప్పలయ్య, మేనేజర్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు. ఎస్టీ బాలుర వసతిగృహంలో బాపూజీ జయంతి నిర్వహించారు. పద్మశాలిసంఘం నాయకులు బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. భక్త మార్కండేయ పద్మశాలి సంఘం నాయకులు టచ్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. డాక్టర్ రాజ్‌పాల్, వికాస్, రాజేష్ పాల్గొన్నారు.


మంచిర్యాలలో బాపూజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న మున్సిపల్ చైర్మన్

హాజీపూర్: గుడిపేట 13వ బెటాలియన్‌లో బెటాలియన్ కమాండెంట్ వెంకటరాములు బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అసిస్టెంట్ కమాండెంట్ నాగేశ్వర్‌రావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. మార్కండేయ పద్మశాలి సంఘం నాయకులు బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కృష్ణమూర్తి, ప్రభాకర్, రాజేశం, విష్ణు, వెంకటి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

దండేపల్లి: కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని ప్రభుత్వ కార్యాలయాలు, పద్మశాలి సంఘం నాయకులు నిర్వహించారు. శంకర్, లక్ష్మణ్, శంకరయ్య, రాజ్‌కుమార్, శ్రీనివాస్, రామస్వామి పాల్గొన్నారు.

జైపూర్: కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. తహసీ ల్దార్ వనజారెడ్డి బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వేమనపల్లి: ఎంపీడీవో కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇస్తేకర్, సత్య ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

మందమర్రిటౌన్: తెలంగాణ ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు హైద్రాబాద్‌లో నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పట్టణంలోని మున్సిపల్ కార్యాల యంలో లక్ష్మణ్ బాపూజీ జయంతి నిర్వ హించారు. కమిషనర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. జాతీయ బీసీ సంఘం నాయకులు నిర్వహించిన కార్యక్రమంలో శంకర్, గాండ్ల సంజీవ్, నర్సోజీ పాల్గొన్నారు.

తాండూర్: మండల కేంద్రంలో బాపూజీ జయంతి నిర్వహించారు. సీఐ కుమారస్వామి, ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్ పాల్గొన్నారు.

నస్పూర్: మున్సిపాలిటీ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి నిర్వహించారు. బాపూజీ చిత్రపటానికి చైర్మన్ సుర్మిళ్ల వేణు, కమిషనర్ సతీష్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెవెన్యూ అధికారి శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు. పద్మశాలి సంఘం అధ్యక్షుడు బొడ్డయ్య, మార్కండేయ ఆలయ కమిటీ అధ్యక్షుడు రామన్న, వేముల సురేష్, రాజబాబు, పద్మ, పాల్గొన్నారు.

కాసిపేట: తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయం లో లక్ష్మణ్ బాపూజీ జయంతి నిర్వహించారు. ఎంపీడీవో సత్యనారాయణసింగ్, తహసీల్దార్ భోజ న్న, ఎంపీవో సప్దర్ ఆలీ, తదితరులు పాల్గొన్నారు.

కోటపల్లి: తహసీల్దార్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ మహేంద్రనాథ్, డీటీ నవీన్‌పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

కోటపల్లి, సెప్టెంబరు 27: విద్యార్థిదశ నుంచే ప్రతీ ఒక్కరికి చట్టాలపై అవగాహన అవసరమని మండల న్యాయాధికార సంస్థ చైర్మన్, చెన్నూరు మున్సిఫ్ కోర్టు న్యాయాధికారిరవి అన్నారు. శుక్రవారంమోడల్ స్కూల్, కళాశాలలో నిర్వహించిన న్యాయవిజ్ఞానవేదికలో చట్టాలు, మహిళలరక్షణపై అవగాహన కల్పించారు. న్యాయవాదులు వివిధచట్టాలపై వివరించారు. బార్ అసోసియేషన్ చైర్మన్ రమేష్‌చంద్రగిల్డా, న్యాయవాదులు మల్లేష్‌గౌడ్, రాజేందర్, పున్నం, ఇన్‌చార్జీ ప్రిన్సిపాల్ రాము, కేజీబీవీ ఎస్‌వో హరిత, పాల్గొన్నారు.


చట్టాలపై అవగాహన కల్పిస్తున్న న్యాయాధికారి రవి

మెరుగైన వైద్య సేవలు అందించాలి

లక్షెట్టిపేటరూరల్, సెప్టెంబరు 27: ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు అధికారులు సమన్వయంతో కృషిచేయాలని కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆరోగ్యకేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రాథమికఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆసుపత్రిలోని వార్డులు,రిజిష్టర్‌లు,ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ప్రభుత్వం అన్నిరకాల చర్యలు చేపడుతుందన్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించి రిజిష్టర్‌లు, రికార్డులు తనిఖీచేశారు. తహసీల్దార్ దిలీప్‌కుమార్, మున్సిపల్ కమిషనర్,వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ సభ పోస్టర్ల విడుదల

వేమనపల్లి, సెప్టెంబరు 27: వేమనపల్లి ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం పీడీఎస్‌యూ అర్ధశతాబ్ది సభ పోస్టర్లను జిల్లా అధ్యక్షుడు రెడ్డి చరణ్ విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ పీడీఎస్‌యూ విద్యార్థుల సమస్యల పరిష్కారం, విద్యారంగ అభివృద్ధికి నిరం తరం కృషి చేస్తుందన్నారు. సభకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. నాయకులు సాయికుమార్, అజయ్, వంశీ, రాజు, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఆసుపత్రుల తనిఖీ

బెల్లంపల్లి, సెప్టెంబరు 27: నిబంధనలు పాటించని ప్రైవేటు ఆసుపత్రులపై చర్యలు తప్పవని డిప్యూటీ డీఎం హెచ్‌వో సుధాకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం పలు ప్రైవేటు ఆసుపత్రులు, ల్యాబ్‌లను పరిశీలించారు. లైసెన్స్‌లను పరిశీలించినట్లు తెలిపారు. తనిఖీల్లో పలువురు ఆసుపత్రుల నిర్వాహకులు లైసెన్స్ రెన్యువల్ చేయించు కోలేదని, రెన్యువల్ చేయించుకోవాలని సూచించారు.

హెచ్ఐవీపై అవగాహన

జన్నారం, సెప్టెంబరు 27: జన్నారం బస్టాండ్‌లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కళాజాతబృందం సభ్యులు హెచ్‌ఐవీపై అవగాహన సదస్సు నిర్వహించారు. హెచ్‌ఐవీ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. డీఎండీవో సంతోష్, స్నేహ, ఐసీటీసీ కౌన్సిలర్ ఆంజనేయులు, సుధారాణి, స్వప్న, విజయ పాల్గొన్నారు.

హైద్రాబాద్‌లో
మందమర్రి యువకుడి ఆత్మహత్య


రాజేష్ (ఫైల్)

మందమర్రిటౌన్, సెప్టెంబరు 27 : పట్టణంలోని 1వ జోన్‌కు చెందిన దాసరి రాజేష్ (32) అనే యువకుడు శుక్రవా రం హైద్రాబాద్‌లోని కేబీహెచ్ ప్రగతినగర్ సమీపంలోని చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్య చేసుకునే ముందు సెల్ఫీ వీడియో తీసుకున్నాడు. స్నేహితుడు అప్పు ఇచ్చా డని, అప్పు కిందకు భూమి ఇచ్చినప్పటికీ ఇంకా డబ్బులు సరిపోవని వేధింపులకు పాల్పడడంతో ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. కుటుం బీకులు పోలీసులకు సమాచారం అందించడంతో చెరువు వద్దకు వెళ్లి మృతదేహాన్ని బయటకు తీశా రు. మృతుడికి భార్య, కూతురు ఉన్నారు. పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమ కట్టడాలు కూల్చివేత

మందమర్రిటౌన్, సెప్టెంబరు 27: పట్టణంలోని మార్కెట్ ఏరియాలో కాలువలను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టిన కట్టడాలను అధికారులు ఎక్స్‌కావేటర్‌తో కూల్చివేశారు. మున్సిపల్ అధికారులు ఇటీవల కబ్జా చేసిన వారికి నోటీసులు జారీ చేశారు. కట్టడాలను తొలగించకపోవడంతో తొలగించారు. మార్కెట్ ప్రధాన సెంటర్‌లో కూడా అక్రమంగా నిర్మించిన దుకాణ సముదాయాలకు నోటీసులు ఇచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. రెండు రోజుల్లో తొలగించుకోవాలని లేకుంటే తామే తొలగిస్తామని హెచ్చరించారు.

మహాలక్ష్మి లబ్ధిదారులకు సబ్సిడీ పత్రాలు పంపిణీ


గ్యాస్ సిలిండర్ పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి

మందమర్రిటౌన్, సెప్టెంబరు 27: మహాలక్ష్మీ పథకం లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పత్రాలను శుక్రవారం ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి అందజేశారు. అయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. గత ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసినా సీఎం రేవంత్‌రెడ్డి పథకాలకు నిధులు కేటయిస్తూ సమర్థవంతంగా అమలు చేస్తున్నారన్నారు. అభివృద్ధి పనులను అధికారులు త్వరగా పూర్తి చేయాలన్నారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ సతీష్‌కుమార్, నాయకులు సుదర్శన్, ఉపేందర్‌గౌడ్, ప్రభాకర్‌రావు, కడారి జీవన్, రమేష్, తిరుమల్‌రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు వినతి పత్రాలు అందించారు.

రామకృష్ణాపూర్: మున్సిపల్ కార్యాలయంలో మహాలక్ష్మి లబ్ధిదారులకు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సబ్సిడీ పత్రాలు అందజేశారు. సీఎం రేవంత్‌రెడ్డి పేదలకు ఎన్నో రకాల సంక్షేమ పథకాల అమలు చేస్తున్నాడని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా రూ.500కే గ్యాస్ సిలిండర్ ఏ రాష్ట్రంలో లేదని పేర్కొన్నారు. చైర్‌పర్సన్ జంగం కళ, వైస్‌చైర్మన్ విద్యాసాగర్, కమిషనర్ మురళికృష్ణ, కౌన్సిల్, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

విధుల్లోకి తీసుకోవడం లేదని
ఎస్టీపీపీ కాంట్రాక్టు కార్మికుడి ఆత్మహత్య


బాలకృష్ణ (ఫైల్)

జైపూర్, సెప్టెంబరు 27: ఎస్టీపీపీలో కాంట్రాక్టు కార్మికుడిగా పనిచేస్తున్న పెగడపల్లి గ్రామానికి చెందిన మాస్ బాలకృష్ణ (35) గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి భార్య లక్ష్మీ, కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం బాలకృష్ణ మూడు నెలల నుంచి అనారోగ్యంతో విధులకు హాజరు కాలేదు. ఇటీవల ఆరోగ్యం కుదుటపడడంతో 15 రోజుల నుంచి విధుల్లోకి తీసుకోవాలని పవర్ మేక్ కంపెనీ హెచ్‌ఆర్ మధు, అధికారి రమేష్ చుట్టూ తిరుగుతున్నాడు. వారు బాలకృష్ణను విధుల్లోకి తీసుకోలేదు. దీంతో కుటుంబ పోషణ కష్టమవుతుందని మనస్తాపం చెంది శుక్రవారం ఇంట్లో గడ్డి మందు తాగగా గమనించిన కుటుంబీకు లు మం చిర్యాలలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబీకులు పేర్కొన్నారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ విషయంపై మధుకు ఫోన్ చేయగా స్విచాఫ్ చేసి ఉంది. మృతుడి భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉమ్మడిజిల్లా బాల్‌బాడ్మింటన్ జట్ల ఎంపిక

రెబ్బెన, సెప్టెంబరు 27: గోలేటి సింగరేణి పాఠశాల క్రీడా మైదానంలో శుక్రవారం బాల్ బాడ్మింటన్ జిల్లా జట్లను ఎంపిక చేశారు. బెల్లంపల్లి ఎస్‌వోటుజీఎం రాజమల్లు మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టుకు మంచిపేరు తేవాలన్నారు. క్రీడాకారులు చక్కటి క్రీడాస్ఫూర్తితో రాణించాలన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ బాల్‌బాడ్మింటన్ జనరల్ సెక్రెటరీ ఆర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ క్రీడాస్ఫూర్తితో క్రీడాకారులు అత్యుత్తమన ప్రతిభ కనబర్చాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ జాయింట్ సెక్రెటరీ తిరుపతి, కైరిగూడ పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సెక్రెటరీ ఆర్ నారాయణ రెడ్డి ప్రకటించారు.

ఎంపికైన బాలుర జట్టు: పిసాయిచరణ్, సీహెచ్ గోపాలకృష్ణ, ప్రేందీప్, సిద్ధార్థ, నిఖి ల్, అక్షిత్, అఖిల్, రుద్రధృవ, నందం, అక్షయ్, కోచ్‌గా నరేష్, మేనేజర్‌గా కె.మల్లేష్ ఎంపికయ్యారు.

ఎంపికైన బాలికజట్టు: టి ప్రజ్వల, సాయిశ్రీవర్షిణి, సహస్ర, స్ఫూర్తి, కారుణ్య, వేరోనిక, డి నవ్య, ఝాన్సీ, సీహెచ్ లక్ష్మీ, కోచ్ జి గోపాల్, మేనేజర్‌గా కె భాస్కర్ ఎంపికయ్యారు.


ఎంపికైన ఆదిలాబాద్ బ్యాడ్మింటన్ జట్లు

కాగజ్‌నగర్ ఎంఈవోగా వాసాల ప్రభాకర్


ఎంఈవోను సన్మానిస్తున్న నాయకులు

కాగజ్‌నగర్, సెప్టెంబరు 27: కాగజ్‌నగర్ ఎంఈవోగా వాసాల ప్రభాకర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. తాండూరు ఎంఈవోగా పనిచేస్తున్న ప్రభాకర్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం ఆయా సంఘాల నాయకులు ఎంఈవోను ఘనంగా సన్మానించారు.

దహెగాం ఎంఈవోగా శ్రీనివాస్


సీహెచ్ శ్రీనివాస్

దహెగాం: మండల ఎంఈవోగా సీహెచ్ శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పని చేసిన భిక్షపతి బదిలీపై హనుమ కొండకు వెళ్లగా కుంచెవెల్లి జిల్లాపరిషత్ సెకండరీ పాఠశాలలో పీజీహెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్‌కు ఎంఈవోగా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు సన్మానించారు.

టాస్క్‌ఫోర్సు దాడులు

కాగజ్‌నగర్, సెప్టెంబరు 27: పట్టణంలోని సుభాష్ కాలనీలో శుక్రవారం రాత్రి టాస్క్‌ఫోర్సు సీఐ రాణాప్రతాప్, ఎస్సై వెంకటేష్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రూ.23వేల విలువ గల దేశీదారు బాటిళ్లను స్వాధీనం చేసుకొని రతన్ గుప్తాపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. పట్టుకున్న దేశీదారు బాటిళ్లను కాగజ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్టు వారు తెలిపారు.

దుకాణాలను తొలగించాలి: ఆదివాసీ నాయకులు

బెజ్జూరు, సెప్టెంబరు 27: మండలకేంద్రంలోని బస్టాండు ప్రాంతంలో ఉన్న కుమరంభీం విగ్రహంచుట్టూ ఉన్న కూరగాయల దుకాణాలను తొలగించాలని తహసీల్దార్, ఎంపీడీవో, ఎస్సైకి ఆదివాసీ నాయకులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఆదివా సీల ఆరాధ్య దైవం అయిన భీం విగ్రహం పూర్తిగా కూరగాయల దుకాణాలతో కనిపించడం లేదన్నారు. రెండు రోజుల్లో దుకాణాలను తొలగించాలని కోరారు. కార్యక్రమంలో ఆదివాసీనాయకులు తిరుపతి, సకారాం, శంకర్, కె.శంకర్, గంగారాం, పి శంకర్,మాదవరావు, రమేష్‌పాల్గొన్నారు.

జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కళోత్సవ్

కౌటాల, సెప్టెంబరు 27: మండలకేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో శుక్రవారం కళోత్సవ్ నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జానపద నృత్యపోటీలను నిర్వహించారు. ఇక్కడ గెలుపొందిన విద్యార్థులను జిల్లాస్థాయికి పంపిస్తామని ఎంఈవో హనుమంతు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నారాయణసింగ్, శ్యాంరావు,భావనేశ్వరి పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

పెంచికలపేట, సెప్టెంబరు 27: మండలంలోని మురళిగూడ, కమ్మర్‌గాం, ఎల్కపల్లి గ్రామాల్లోని రైతువేదికల్లో రైతులకు అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరివికాసం కరెంటు కనెక్షన్, మోటార్స్, కొత్త గిరి వికాసం బోర్లకు కరెంటుకనెక్షన్ ఇప్పించేందుకు వివరాలను సేకరించి పంపించాలని కార్యదర్శులను, ఏపీవోసతీష్‌ను డీఆర్డీవో దత్తారాం ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆల్బర్ట్, తహసీల్దార్ వెంకటేశ్వర్, ఏపీవో సతీష్, ఈసీ జైహింద్, ఏఈవోలు శ్రీవిద్య, శివ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

కాలుష్య కోరల్లో కాగజ్‌నగర్



కాగజ్‌నగర్‌లో కమ్మేసిన ఎస్పీఎం పొగ

- ఎస్పీఎం నుంచి వెలువడుతున్న కాలుష్యం
- భరించలేని వాసన, కళ్ల మంట
- పట్టించుకోని యాజమాన్యం

కాగజ్‌నగర్, సెప్టెంబరు 27: ఎస్పీఎం కాలుష్యం కోరల్లో కాగజ్‌నగర్ పట్టణం కొట్టుమిట్టాడుతోంది. ఎస్పీఎం నుంచి వెలువడుతున్న కాలుష్యం మిల్లు పరిసర కాలనీవాసులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పట్టించుకోవాల్సిన కాలుష్య నియంత్రణ మండలి వారు పత్తా లేకుండా పోయారు. వర్షాలు కురిస్తే చాలు ఎస్పీఎం నుంచి వెలువడే వాయు కాలుష్యం ఇళ్లలోకి వ్యాపిస్తోంది. దీంతో కళ్ల మండుతున్నాయని కాలనీవాసులు పేర్కొంటున్నారు. అలాగే భరించ లేని వాసన వస్తోందంటున్నారు.

భరించలేని వాసన..

రైల్వేస్టేషన్‌కు వేళ్లేదారిలో మూడు పొగగొట్టాలున్నాయి. ఈ పొగ గొట్టాల నుంచి పైకి వెళ్లాల్సిన పొగ కిందకు రావటంతో సమీపంలో ఉన్న కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భరించలేని వాసన వస్తోందంటున్నారు. చిన్నారులు కళ్లమంట భరించలేక ఏడుస్తుండటంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కడుపు ఉబ్బటం లాంటి సమస్యలు కూడా వస్తున్నాయని పేర్కొంటున్నారు. శ్వాసకోశ సమస్యలు అధికంగా వస్తున్నాయని తెలిపారు. రాత్రి పూట సమస్య మరింత ఎక్కువగా ఉండటంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియక అంతా భయం గుప్పిట్లో కాలం గడుపుతున్నారు.



కాలుష్య తీవ్రతను పరిశీలిస్తున్న తహసీల్దార్ కిరణ్ కుమార్, కమిషనర్ అంజయ్య (ఫైల్)

కాలుష్య తీవ్రతపై విచారణ..

కాలుష్య తీవ్రతపై సమీపకాలనీ వాసులు నేరుగా ఎస్పీఎం గేటు ఎదుట ఆందోళన చేయటంతో మంగళవారం రాత్రి తహసీల్దార్ కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. పొగ ఎక్కడి నుంచి వస్తోందని, దీని తీవ్రత ఎలా ఉందనే అంశాలపై కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. ఈ విషయాన్నింటిని ఉన్నతాధికారులకు తెలియజేస్తానన్నారు.

ఎస్పీఎం కాలుష్య నివారించాలని సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత

కాగజ్‌నగర్: ఎస్పీఎం నుంచి వెలువడే కాలుష్యంతో అనేక ఇబ్బందులు పడుతున్నామ ని, కాలుష్యాన్ని వెంటనే నియంత్రించాలని కోరుతూ శుక్రవారం వివిధ కాలనీలవాసులు సబ్‌కలెక్టర్ శ్రద్ధా శుక్లాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్పీఎం నుంచి వెలువడే పొగ నేరుగా తమ ఇండ్లలోకి వస్తోందన్నారు. పొగ మాత్రమే కాకుండా అది దుర్గంధం వేస్తోందన్నారు. చిన్నారులు కళ్లలో మంట మండుతున్నాయని ఏడుస్తున్నారని పేర్కొన్నారు. పెద్దలకు దగ్గు వస్తోందని తెలిపారు. వెంటనే కాలుష్య సమస్యను పరిష్కరించా లని కోరగా పరిష్కస్తామని సబ్ కలెక్టర్ తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎండీ ఖయ్యూం, జాకిర్ సాబ్రీ తదితరులున్నారు.



సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

పొగ ఇళ్లలోకి వస్తోంది..: ఎండీ ఖయ్యూం, కాగజ్‌నగర్

ఎస్పీఎం గొట్టాల నుంచి వెలువుడే పొగ నేరుగా మా ఇండ్లలోకి వస్తోంది. భరించేని వాసన వస్తోంది. ఈ పొగతో కళ్లు మండుతున్నాయి. నోరు ఎండుక పోతోంది. దగ్గు అధికంగా వస్తోంది. జ్వరాల బారిన పడుతున్నాం. అధికారులు విచారణ జరిపి ఎస్పీఎం కాలుష్యం నుంచి పట్టణవాసులకు విముక్తి కలిపించాలి.

దుర్గంధం వస్తోంది..: రాజేశ్వరి, కాగజ్‌నగర్

ఎస్పీఎం గొట్టం నుంచి వెలువడే పొగ నుంచి భరించలేని దుర్వాసన వస్తోంది. ఉదయం, సాయంత్రం వేళల్లో వాసన అధికంగా వస్తోంది. శ్వాస పీల్చాలంటే కష్టంగా ఉంది. కళ్ల మంటలు మండుతున్నాయి. ఇక వర్షాలు కురిసిందంటే చాలు పొగ పట్టణమంతా కమ్మేస్తోంది. అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి.

మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ: ఎస్పీ



బాపూజీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎస్పీ శ్రీనివాస రావు

ఆసిఫాబాద్, సెప్టెంబరు 27: నిస్వార్థజీవి, ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నతవ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ అని ఎస్పీడీవీ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసుకార్యాలయంలో కొండాలక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్ర పటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని, తెలంగాణ తొలి,మలిదశ ఉద్యమాల్లో పాల్గొని పోరాడిన బాపూజీదేశం గర్వించదగ్గనేత అని కొనియాడారు. బాపూజీ జిల్లాలోని వాంకిడిమండలంలో జన్మించడం మన అదృష్టమన్నారు. కార్యక్రమంలో సీఐలు కేశవులు, మార్కండేయ, ఆర్ఐలు పెద్దయ్య, అంజన్న, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి



విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

వాంకిడి, సెప్టెంబరు 27: ప్రభుత్వపాఠశాలలు, ఆశ్రమ, గురుకుల పాఠశాలలు, కస్తూర్బాగాంధీ విద్యాలయాల్లో నేషనల్ అచీవ్‌మెంట్‌సర్వే, వార్షిక పరీక్షల్లో ఉత్తమఫలితాల సాధన దిశగా కృషిచేయాలని అదనపుకలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీసందర్శించారు. ఈసందర్భంగా రిజిస్టర్లు, పరిసరాలు, గదులు పరిశీలించారు. ఈసందర్భంగా అదనపుకలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ అచీవ్ మెంట్‌సర్వే 4నుంచి3,6,9తరగతులకు నిర్వహిస్తామన్నారు. ఇందుకుగాను విద్యార్థుల్లో కనీసఅభ్యసన సామర్థ్యాలు మెరుగుపడేలా మరింత సాధన చేయించాలని అన్నారు. ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, సమయసారిని పాటించాలని తెలిపారు. విద్యార్థులకు మాక్ టెస్టులు, వారాంతపు పరీక్షలు నిర్వహించి విద్యార్థుల ప్రగతిని నిర్ణీతప్రొఫార్మాలో నమోదు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల ప్రగతిఅంచనా వేయాలన్నారు. వెనకబడ్డవారిపై దృష్టిసారించాలన్నారు. అనంతరం విద్యార్థులకు స్వయంగా బోర్డుపై పాఠాలు బోధిం చి విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. అనంతరం సవ్వాతిదాబా పీఆర్‌రోడ్డు కల్వర్టు దెబ్బతిన్న ప్రాంతాన్ని పరిశీలించి త్వరగా మరమ్మతులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లావిద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్, ఎంఈవో శివచరణ్, డీఈ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక



పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 27: ఆసిఫాబాద్ గిరిజన పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థినులు శనివారం నుంచి జార్ఖండ్‌లో జరిగే జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు గిరిజనక్రీడల అధికారి మీనారెడ్డి, ప్రదానోపాధ్యాయుడు జంగు తెలిపారు. పాఠశాలకు కె నాగేశ్వరి, ఎస్ వైష్ణవి, కె సరోజ, శ్రీలత ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను శిక్షకుడు తిరుమల్, ఐటీడీఏ పీవో కుష్బుగుప్తా, గిరిజనసంక్షేమశాఖడీడీ రమాదేవి, ఏసీఎంవో ఉద్ధవ్, జీసీడీవో శకుంతల, ఏటీడీవో చిరంజీవి, అధ్యాపకులు అభినందించారు.

సబ్‌కలెక్టర్‌ను కలిసిన నాయకులు



సబ్ కలెక్టర్‌కు మొక్కను అందజేస్తున్న సంఘాల సభ్యులు

కాగజ్‌నగర్, సెప్టెంబరు 27: కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ శ్రద్ధాశుక్లాను శుక్రవారం వివిధ సంఘాల నాయకులు, సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలను వివరించారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతికుమారి, జిల్లాకార్యదర్శి మహిపాల్, నాయకులు బాలకృష్ణ, బాజిఖాన్, కరిష్మా, శ్రీలత, తదితరులున్నారు.

మహనీయుల చరిత్రను భావితరాలకు అందిద్దాం: కలెక్టర్



కలెక్టరేట్‌లో బాపూజీ చిత్రపటానికి పూల మాల వేస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, సెప్టెంబరు 27: మహనీయుల చరిత్రను భావితరాలకు అందించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతిని కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ దాసరి వేణు, ఎమ్మెల్సీ దండె విఠల్, ఆర్డీవో లోకేశ్వర్‌రావు, పద్మశాలి, బీసీ, ఇతర సంఘాల నాయకులు హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు.

బాపూజీచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపూజీ బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. తెలంగాణ తొలి,మలిదశ ఉద్యమాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. బాపూజీ ఈ ప్రాంతవాసి కావడం సంతోషంగా ఉందన్నారు. జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలకు లక్ష్మణ్‌బాపూజీ పేరు పెట్టేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. బాపూజీ విగ్రహ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మెల్సీ దండె విఠల్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ, కుమరంభీం వంటి మహనీయులు ఆసిఫాబాద్ ప్రాంతవాసులు కావడంగర్వంగా ఉందన్నారు. ప్రజల కోసం సాగించిన పోరాటాలు సదాస్మరణీయమన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖాధికారి సజీవన్, పద్మశాలిసంఘం నాయకులు ఆంజనేయులు, రాజయ్య, బీసీసంఘం నాయకులు రమేష్, పీఏసీఎస్ చైర్మన్ అలీబీన్‌అహ్మద్, ఎమ్మార్పీఎస్ నాయకులు కేశవరావు,తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుల సంక్షేమచట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి..

వృద్ధుల పోషణ, సంరక్షణ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో నిర్వహిస్తున్న వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా కలెక్టరేట్‌లో జిల్లా మహిళా, శిశు, వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాకథాన్‌లో అదనపు కలెక్టర్ దాసరి వేణు, ఎమ్మెల్సీ దండెవిఠల్, ఆర్డీవో లోకేశ్వర్‌రావు, వివిధ సంఘాల నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమం ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. వృద్ధుల సంక్షేమం, సంరక్షణ చట్టాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. వయోవృద్ధుల పోషణ, సంక్షేమంపట్ల నిర్లక్ష్యంవహించిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మాజీఎమ్మెల్యే ఆత్రంసక్కు, జిల్లాఅధికారులు, సీడీపీవోలు, అంగన్‌వాడీటీచర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్, అదనపు కలెక్టర్‌కు సన్మానం..

జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారిని జిల్లా పీఆర్టీయూటీఎస్ నూతన కార్యవర్గం సభ్యులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం కలెక్టర్, అదనపు కలెక్టర్‌ను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు శ్రీనివాసరావు, అనిల్‌కుమార్, రవి, వెంక టేశ్వర్లు, అనురాధబాయి, సునీత, శ్రీనివాస్, మహేష్‌చంద్ర శేఖర్, రాహుల్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం



ఉపాధ్యాయురాలు సుశీలను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, గ్రామస్థులు

కౌటాల, సెప్టెంబరు 27: మండలంలోని మొగడ్‌దగడ్ కుమరంభీం కాలనీ పాఠశాల ఉపాధ్యాయురాలు సుశీల బదిలీపై బాబాపూర్‌కు వెళ్తుండడంతో శుక్రవారం గ్రామస్థులు ఆమెను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగాపాల్గొన్న ఏటీడీవో ఖమర్‌హుస్సేన్, ఎస్‌సీఆర్పీ పోచయ్య మాట్లాడుతూ బదిలీపైవెళ్తున్న ఉపాధ్యాయురాలిని గ్రామస్థులంతా సన్మానించడం చూస్తే ఇక్కడి విద్యార్థులు, గ్రామస్థులపట్ల ఉపాధ్యాయురాలు చూపిన ప్రేమానురాగాలు అర్థమవుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోము, మాజీసర్పంచ్‌జీజాబాయి, లక్ష్మీ, నిర్మలబాయి, రఘునాథ్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెరుగైన వేతనాలు ఇప్పించే నాయకున్ని ఎన్నుకోవాలి



మాట్లాడుతున్న మల్లికార్జున్

కాగజ్‌నగర్, సెప్టెంబరు 27: ఎస్పీఎంలో పని చేసే కార్మికులకు మెరుగైన వేతనాలు ఇప్పించే నాయకున్ని ఎన్నుకోవాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లికార్జున్ అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్‌లో ఆయన మాట్లాడారు.కార్మికులకు భరోసా ఇచ్చి సమస్యలను పరిష్కరించేది సీఐటీయూ మాత్రమేనన్నారు. ఎస్పీఎం కార్మికులు కూడా తప్పకుండా సీఐటీయూని ఆదరించాలని కోరారు. సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు, ఎస్పీఎం మజ్దూర్ యూనియన్ ప్రధానకార్యదర్శి కూశన్న రాజన్న, ఉపాధ్యక్షుడు ముంజం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి అండర్-17 హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీలు

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 27: ఆసిఫాబాద్ పట్టణం లోని గిరిజన ఆదర్శ బాలికల క్రీడాపాఠశాలలో శనివారం అండర్-17 బాలబాలికల హ్యాండ్ బాల్ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి యాదయ్య, క్రీడల ప్రధానకార్యదర్శి సాంబశివరావు తెలిపారు. పోటీల్లో పాల్గొనే వారు తమ ప్రధానోపాధ్యాయుల చేత ఎంట్రీఫాం, బోనఫైడ్‌పై సంతకం చేయించుకుని రావాలని, ఆధార్‌కార్డు జిరాక్స్‌తో రావాలన్నారు.



కార్మికులే తగిన బుద్ధి చెప్పాలి : ఐఎన్‌టీయూసీ

శ్రీరాంపూర్, సెప్టెంబరు 27: ఐఎన్‌టీయూసీ, కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు అందిస్తున్న హక్కులను చూసి జీర్ణించుకోలేక ఇతర కార్మికసంఘాలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు జె శంకర్‌రావు కోరారు. ఆర్కే న్యూటెక్ గనిలో నిర్వహించిన గేట్‌మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. టీబీజీకేఎస్ నాయకులు పదేళ్లుగా కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇప్పుడు ఆందోళనలు చేపట్టడం శోచనీయమన్నారు. సమావేశంలో జాతీయసమితి సభ్యుడు సీహెచ్ భీంరావు, కేంద్ర ఉపాధ్యక్షుడు కలవేన శ్యామ్, ఉప ప్రధానకార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత: జీఎం



మందమర్రి: గ్రీన్ పార్కులో చెత్తా, చెదారం తొలగిస్తున్న అధికారులు

మందమర్రిటౌన్, సెప్టెంబరు 27: పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత అని మందమర్రి ఏరియాజీఎం దేవేందర్ తెలిపారు. శుక్రవారం గ్రీన్‌పార్కులో 4.0కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత కార్యక్రమం చేపట్టారు. చెత్తా, చెదారం తొలగించారు. జీఎం మాట్లాడుతూ కేంద్రబొగ్గు మంత్రిత్వశాఖ ఆదేశలమేరకు స్వచ్ఛత కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం రాజేశ్వర్‌రెడ్డి, పీఎం శ్యాంసుందర్, అధికారుల సంఘం అధ్యక్షుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్: పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. స్వచ్ఛత ప్రత్యేక కార్యక్రమం 4.0ను శుక్రవారం ఏరియా వర్క్‌షాప్‌లో నిర్వహించగా, ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యాలయ ఆవరణలో ఎలాంటి చెత్తా,చెదారం కనపించకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏరియా వర్క్‌షాప్ డీజీఎం కె రవీందర్, ఇంజనీర్లు రాకేష్‌రెడ్డి, రవి కుమార్, శ్రీనివాస్, ఉద్యోగులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీని ఆదర్శంగా తీసుకోవాలి



నివాళులు అర్పిస్తున్న శ్రీరాంపూర్ జీఎం

శ్రీరాంపూర్, సెప్టెంబరు 27: కొండా లక్ష్మణ్ బాపూజీని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఏరియా జీఎం బి సంజీవ రెడ్డి అన్నారు. శుక్రవారం జీఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్య, నిజాం వ్యతిరేక, తొలిదశ తెలంగాణ ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. నేటి యువత ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం ఎన్ సత్యనారాయణ, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కేబాజీసైదా, ఏజీఎం (ఫైనాన్స్) మురళీధర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మందమర్రి టౌన్: జీఎం కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి జీఎం దేవేందర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం రాజేశ్వర్‌రెడ్డి, పీఎం శ్యాంసుందర్, అధికారుల సంఘం నాయకుడు షైడీశ్వర్, ఏఐటీయూసీ బ్రాంచ్ సహాయ కార్యదర్శి కంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన: గోలేటి జీఎంకార్యాలయంలో ఇన్‌చార్జి జీఎం నరేందర్ కొండా లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాలవేశారు. అనంతరం మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగిద్దామన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ వైస్‌ప్రెసిడెంట్ మొగిలి, ఎస్‌వోటు జీఎం రాజమ్మ్లు, పర్సనల్ మేనేజర్ తిరుపతి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్న సంఘాలు

శ్రీరాంపూర్, సెప్టెంబరు 27: లాభాలవాటా విషయంలో కొన్నియూనియన్లు కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఏఐటీయూసీ ఉపప్రధానకార్యదర్శులు కంది కట్ల వీరభద్రయ్య, ముష్కె సమ్మయ్య అన్నారు. ఎస్ఆర్పీ3 గనిలో ఏర్పాటుచేసిన గేట్‌మీటింగ్‌కు వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రతిఏడాది సంస్థకు వచ్చినలాభాల నుంచి కంపెనీ విస్తరణ, ఓపెన్ కాస్టులలో బ్యాక్ ఫిల్లింగ్, థర్మల్, హైడల్, సోలార్, పవర్ ప్లాంట్ల నిర్మాణానికి కొంతమొత్తాన్ని పెట్టుబడిగా తీసి పక్కన పెడతారన్నారు. మిగతామొత్తం నుంచి వాటా చెల్లిస్తారని పేర్కొన్నారు. ఈఏడాది కూడా అదేవిధానం కొనసాగిందన్నారు. ఈ విషయాన్ని గుర్తించకుండా మిగిలిన కార్మిక సంఘాలు రాద్ధాంతం చేయడం మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా, సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, పిట్ కార్యదర్శి మురళీ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

లాభాల వాటాపై కాంట్రాక్టు కార్మికుల హర్షం

మందమర్రి టౌన్, సెప్టెంబరు 27: సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు 2023-24ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 5వేల రూపాయల వాటా చెల్లించడానికి యాజమాన్యం అంగీకరించింది. కాంగ్రెస్‌ప్రభుత్వం, యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకోవడంపై కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

'కార్మికుల హక్కుల సాధన తమ యూనియన్‌తోనే సాధ్యం'

మందమర్రి టౌన్, సెప్టెంబరు 27: కార్మిక హక్కుల సాధన తమ యూనియన్‌తోనే సాధ్యమని ఏఐటీయూసీ బ్రాంచికార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లికార్యదర్శి దాగం మల్లేష్, ఎండీ అక్బర్ అలీ పేర్కొన్నారు. ఏరియాలోని ఆయాడిపార్టుమెంట్లకు చెందిన కార్మికులు శుక్రవారం ఏఐటీయూసీలో చేరారు. వీరికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఏరియాకార్యదర్శి భీమనాథుని సుదర్శన్, సహాయ కార్యదర్శి కంది శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

'లాభాల వాటా నుంచి రూ.5వేలు ఇవ్వాలి'

రెబ్బెన, సెప్టెంబరు 27: లాభాలవాట నుంచి రూ.5వేలు ఇవ్వాలని శుక్రవారం ఎస్‌వోటు జీఎం రాజమల్లుకు కోల్‌ట్రాన్స్‌పోర్టు కార్మికులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు బోగేఉపేందర్ మాట్లాడుతూ కోల్‌ట్రాన్స్‌పోర్టు కార్మికులకు సింగరేణి కంపెనీకి వచ్చిన లాభాలవాటలో వెంటనే రూ.5వేలు ఇవ్వాలని కోరారు. వినతిపత్రం అందజేసినవారిలో ఏఐటీయూసీ బ్రాంచ్‌కార్యదర్శి అరకిల్లస్వామి, కార్యదర్శి లక్ష్మీనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుపతి, కోశాధికారి సతీష్, కార్మికులుతదితరులు పాల్గొన్నారు.

ఐఎన్టీయూసీకి అనుబంధంగా కాంట్రాక్టు కార్మిక సంఘం

మందమర్రి టౌన్, సెప్టెంబర్ 27: సింగరేణిలో ఐఎన్టీయూసీ యూనియన్‌కు అనుబంధంగా కాంట్రాక్టుకార్మికసంఘం ఆవిర్భవించనుంది. రెండురోజుల క్రితం గోదావరిఖనిలో ఐఎన్టీయూసీ కార్యాలయం వద్ద నిర్వహించిన కాంట్రాక్టుకార్మికుల సభలో ఆయన ఇదే విషయాన్ని ప్రస్తావించారు. ఐఎన్టీయూసీకి అనుబంధంగా ఈ సంఘాన్ని ఏర్పాటు చేసి మరిన్ని హక్కులు కల్పించే లక్ష్యంగా ముందుకు వెళ్తామని పేర్కొంటున్నారు.